06ATP27_06ATP27.qxd 19-12-2023 PM 10:42 Page 1



# పంచాయితీ ఆస్తులు అమ్మిన ఉప సర్పంచ్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి..!

**-మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు వైసీపీ వార్డు సభ్యుల ధర్నా -పంచాయితీకు బకాయిపడ్డ టెండర్ మొత్తం రూ.1.6 లక్షలు వసూళుకు డిమాండ్ -మరోమారు బట్టబయలైన ఉప సర్పంచ్‌పై సొంత పార్టీ వార్డు సభ్యుల వ్యతిరేకత -డీపీఓ ఆదేశాలతో చర్యలు తీసుకుంటామన్న కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్**



ఆందోళన చేస్తున్న వార్డు సభ్యులను సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్న కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

పంచాయతీ ఆస్తులను అమ్మిన అధికార వైసీపీకు చెందిన ఉప సర్పంచ్ వన్నప్పపై క్రిమినల్ చర్యలు తీసుకొని ఆయన పంచాయతీకు బకాయిపడ్డ 1.6 లక్షల రూపాయల టెండరు మొత్తాన్ని వెంటనే వసూళు చేయాలని డిమాండ్ చేస్తూ అదే పార్టీకు చెందిన వార్డు సభ్యులు పలువురు మంగళవారం ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీగా పంచాయతీ కార్యాలయంకు వచ్చిన వార్డు సభ్యులు ప్రధాన ద్వారం ముందు బైటాయించి ఉప సర్పంచుకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నివాదాలు చేశారు. ఈ సందర్బంగా వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, పి.శర్మస్ తదితరులు మాట్లాడుతూ ఉప సర్పంచ్ వన్నప్ప పంచాయతీకు చెందిన దాదాపు అరకోటి రూపాయలు విలువచేసే సర్వే నంబర్ 598/బి ఎల్‌పి నంబర్ 153/88లోని 5 సెంట్ల పబ్లిక్ పర్పస్ స్థలాన్ని సొంత జాగీరు అన్నట్లు విక్రయించగా ఆ స్థలం కొని మోసపోయిన వారు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఆయనపై కేసు కూడా నమోదైందన్నారు. అయితే పంచాయతీ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత కల్గిన కార్యదర్శి మాత్రం ఇప్పటివరకు పోలీసులకు పిర్యాదు కూడా చేయకుండా మీనమేషాలు తెక్కిస్తున్నారని ఎద్దేవా చేశారు. అంతే కాకుండా ఉప సర్పంచ్ పంచాయతీకు ఆదాయానిచ్చే 2020-21 సంవత్సరానికి జరిగిన గొర్రెల మేకల మార్కెట్ నుండి సుంకం వసూళు చేసుకునే టెండరు దక్కించుకొని ఇప్పటివరకు టెండరు మొత్తంలో 1.6 లక్షల రూపాయలను చెల్లించలేదన్నారు. పంచాయతీ సమావేశాల్లో ప్రతిసారి ఈ విషయాలను ప్రస్తావిస్తే కార్యదర్శి కల్లబొల్లి మాటలు చెబుతున్నారేతప్ప ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఎవరైనా ఇంటి గుత్త చెల్లించకుంటే వారి ఇంటి ముందు చెత్తపోసి గుత్తను వసూళుచేసే అధికారులు టెండరు బాకాయిను ఎందుకు వసూళు చేయడంలేదని ప్రశ్నించారు. దీంతో ప్రయోజనంలేదని ప్రత్యక్ష ఆందోళనకు దిగడం జరుగుతోందన్నారు. ఆస్తులు అమ్మిన ఉప సర్పంచ్‌పై క్రిమినల్ చర్యలు చేపట్టి, బకాయి మొత్తం వసూళు చేసేంతవరకు ప్రజలెవ్వరూ పంచాయతీకు ఇంటి గుత్తలు చెల్లించవద్దని వార్డుల్లో తిరిగి ప్రచారం చేస్తామన్నారు. ప్రతిరోజూ ఒక రూపంలో ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ వార్డు సభ్యులను సర్దిచెప్పే ప్రయత్నం చేయగా వారు ససేమిరా అన్నారు. ఈ సందర్బంగా కార్యదర్శి మాట్లాడుతూ వార్డు సభ్యుల ధర్నా విషయాన్ని డీపీఓ దృష్టికి తీసుకెళ్లి ఆయన సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్, ఆటో శీనా, తాజుద్దీన్, జిలాన్, అమర్నాథ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లి చెరువును పరిశీలించిన గణాంకశాఖ అధికారులు

**బత్తలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



బత్తలపల్లి చెరువును పరిశీలిస్తున్న గణాంకశాఖ అధికారులు

మండలకేంద్రంలోని చెరువును గణాంకశాఖ అధికారులు పరిశీలించారు. మంగళవారం రాష్ట్ర అర్ధగణాంకశాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ పాండురంగ ఏఎస్ఓ లక్ష్మినరసింహశర్మ, జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కార్యాలయ డివైఎస్ఓ శ్రీనివాసనాయక్, ధర్మవరం ఆర్డీఓ కార్యాలయ డివైఎస్ఓ గోపాల్‌తో కలసి బత్తలపల్లి చెరువును పరిశీలించారు. ఈ పరిశీలనలో చెరువు విస్తీర్ణం, సాగు విస్తీర్ణంను రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే చేసినారా లేదా అని ఏఎస్ఓ, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా మండలంలో వున్న చెరువులను, చెక్‌డ్యాంలను సర్వే చేయాలని గ్రామరెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కందిపంటలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



కందిపంటలో దిగుబడిని అంచనా వేస్తున్న గణాంకశాఖ అధికారులు

మండలంలోని గంటాపురం గ్రామంలో కందిపంటలో పంటకోత ప్రయోగాలను గణాంకశాఖ అధికారులు నిర్వహించారు. మంగళవారం గ్రామంలోని 103, 2బి సర్వే నెంబరులో రైతు సూర్యనారాయణ పొలంలో సాగు చేసిన కందిపంటను ఏఎస్ఓ లక్ష్మినరసింహ శర్మ పర్యవేక్షణలో విహెచ్ఏ హసీనాబీ పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఏడు రోజులు కోసిన కందిపంటను ఎండబెట్టిన తరువాత దిగుబడి 0.155గ్రాములు వచ్చినట్లు ఏఎస్ఓ తెలిపారు. ఈ పంటకోత దిగుబడిని రాష్ట్ర గణాంకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాండురంగ, జిల్లా డివైఎస్ఓ శ్రీనివాసుల నాయక్, డివిజనల్ డివైఎస్ఓ గోపాల్, ఏఈఓ ఉపేంద్రరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రమణ్యేశ్వరస్వామి వసంతోత్సవం

**-ముగిసిన స్వామివారి షష్ఠి ఉత్సవాలు**

**ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

పట్టణంలోని స్థానిక సుబ్రమణ్యేశ్వరస్వామి దేవాలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మార్గశిర శుద్ధ సప్తమి మంగళవారం వసంతోత్సవ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈనెల 15వ తేది నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించారు. అనంతరం కలశ ఉద్వాసన, అవబృతము కార్యక్రమాలు జరిగాయి. ఆలయ కార్యనిర్వహణఅధికారి అంగదాలక్రిష్ణయ్య ఆధ్వర్యంలో అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, పి.శివకుమారశర్మ ఇతర వేద పండితులు శ్రీవల్లి,దేవసేనసమేత శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి ఉత్సవమూర్తులను చలువ పందిళ్ల క్రింద కొలువుదీర్చి కళశ జలంతో అభిషేకాలు నిర్వ హించి వసంతోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. పూజా కార్యక్రమాలకు హాజరైనభక్తులు ఒకరిపైఒకరు రంగునీళ్లనుచల్లుకొని వసంతోత్సవ కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం ధ్వజఅవరోహణ సభా పూజా కార్యక్రమాలు కొనసాగగా షష్టి ఉత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం.సి.కరిబసప్ప, సభ్యులు పాల్గొన్నారు.

**ముగింపు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి :** కాగా సుబ్రమణ్యేశ్వరస్వామి షష్టి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి పాల్గొన్నారు. ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ కమిటీ ఆయన్ను శాలువాకప్పి పూలమాలతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన.. అక్కడే వంటా వార్పు

**అంగన్‌వాడీలు కొనసాగిస్తున్న ధర్నా**

**అగళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



వంటా వార్పు చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు గత వారం రోజులుగా ధర్నా, నిరసనలతో హోరెత్తిస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి రోజు డివిజన్ కేంద్రానికి వెళ్లి నిరసన వ్యక్తం చేశామని, మంగళవారం మళ్లీ తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కార్యాలయం ముందే వంటా వార్పు చేసి తమ నిరసనను తెలియజేశారు. తమ దీర్ఘకాలిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

**అగళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం

రత్నగిరి గ్రామంలో వెలసిన పురాతన కొల్హాపరి మహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. మహాలక్ష్మికి మంగళవారం రోజు ప్రీతికరమైన రోజు కావున భక్తులు విశేష సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించుకున్నారు. మహామంగళహారతి అనంతరం ఆలయ మండలి వారు వసంతాచారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. సోమవారం, మంగళవారం, శుక్రవారం రోజు హాజరైన భక్తులకు ఆలయ మండలి వారు అన్నప్రసాదాన్ని వితరణ చేస్తారు.

## వంట వార్పుతో అంగన్వాడి వర్కర్లు ఉద్యమం

**అమరాపురం,డిసెంబర్ 19,ప్రభాతవార్త:**



వంటవార్పులు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు మండలంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి వర్కర్లు, అయాలు, సిఐటియూ నాయకులు మహబూబ్ ఖాన్ సమక్షంలో మంగళవారం వంటవార్పు ద్వారా నిరవధిక సమ్మె నిర్వహించారు. అంగన్వాడి వర్కర్ల వేతనాలు పెంచాలని గ్రాట్యుటి అమలు చేయాలని బుధవారం సిఐటియూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మండల యూనియన్ నాయకురాలు రామక్క, అనసూయ, సరస్వతి, మంజుల,లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అంగన్వాడి వర్కర్లసంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతిగ్రామంలోనూ అంగన్వాడీ కేంద్రాలలో తాళాలుపగలగొట్టి అధికారులు ఇష్టారాజ్యంగా ఇతరులను విధులకు పెట్టడం ఎంతవరకు న్యాయమని వారు పేర్కొన్నారు. తమ న్యాయ మైన సమస్యలకోసం పోరాటంచేస్తున్న అంగన్వాడివర్కర్ల సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు వారు ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె కొనసాగిస్తామన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించేత వరకు ఈసమ్మెను విరమించే ప్రసక్తిలేదని వారు పేర్కొన్నారు. వంట వార్పును అక్కడే నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను అంగీకరించే వరకు సమ్మె..!



ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో వంట వార్పు చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు

**మడకశిర టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

పట్టణంలోని అమరాపురం బస్టాండ్‌లో అంగన్వాడీలు ప్రతి అంగళ్లకు తిరిగి బిక్షాటన చేపట్టారు. మంగళవారం ఈ సందర్భంగా అక్కడే వంటావార్పు చేశారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే ముఖ్యమంత్రి పరిష్కరించాలని సమ్మెకు మద్దతుగా ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు సౌభాగ్య, మహాలక్ష్మి, అంజమ్మ, కళావతి, జయలక్ష్మి, స్వర్ణలతలు మద్దతు తెలపడం జరిగింది. జిల్లా నాయకురాలు శ్రీదేవి, తాలూకా అధ్యక్షురాలు ఉషా, పద్మలు మాట్లాడుతూ.. సమ్మె ప్రాథమిక హక్కని, అయితే అంగన్‌వాడీలపై ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడడం సిగ్గు చేటని విమర్శించారు. పలు దఫాలుగా చర్చలు సఫలం కాని నేపథ్యంలోనే అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారనే పాలకులు గమనించాలని కోరారు. అంగన్‌వాడీలు అడుగుతున్నది గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలునేనని చెప్పారు. అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటానికి సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, సిఐటియు, ఇతర రాజకీయ పార్టీలు, సంఘాల అండ ఉంటుందని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఐక్యంగా పట్టుదలతో పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కంటే జీతం 1000 అదనంగా ఇస్తానని ఇచ్చిన హామీని జగన్‌మోహన్‌రెడ్డి గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఇప్పటికైనా సానుకూలంగా స్పందించకుంటే వైసీపీ భారీ మూల్యంచెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్లు, ఆశవర్కర్లు, కూడా మద్దతు తెలపడం జరిగింది.

## భారీ స్థాయిలో తరలి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**అమరాపురం,డిసెంబర్ 19,ప్రభాతవార్త:**



మాజీ ఎమ్మెల్సీ నాయకత్వంలో టిడిపి నాయకులు

మడకశిర నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరళి వెళ్లారు.విజయనగరం నందు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తరళి వెళ్లడానికి మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో ధర్మవరం నుండి ప్రత్యేక రైల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరళి వెళ్లారు.త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం జెండాఎగరవేస్తామని వారు ధీమావ్యక్తం చేశారు. అమరాపురం మండలంనుండి టిడిపిశ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## వైఎస్ఆర్‌సిపి ఎస్‌సి సెల్ జిల్లా సెక్రటరీగా ముని



ముని

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి ఎస్‌సి సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా పట్టణానికి చెందిన ముని నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి తనను నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సహకరించిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం ఎస్‌సిలకు అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి పాటుపడతానని ఆయన పేర్కొన్నారు.

## ప్రజలపై విద్యుత్‌చార్జీల భారం తగ్గించాలి

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించాలని బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవగాహన రాహిత్యం కారణంగా నాలుగేళ్లలో రెండు నుండి మూడు రెట్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. గత మూడు నెలల నుండి వినియోగదారులపై దాదాపు 700 కోట్ల రూపాయల అదనపు భారం మోపిందన్నారు. ఎన్నడూలేని విధంగా వర్షాకాలం కూడా విద్యుత్ కోతలు విధిస్తుండడం బాధాకరమన్నారు. వైసిపి అధికారం చేపట్టాక 8 మార్లు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. ఒక్కొక్క యూనిట్‌ను 26 రూపాయలకు కొనుగోలు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. విద్యుత్ కొనుగోళ్ల విషయంలో కోట్లాది రూపాయల అవినీతి చోటు చేసుకుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలపై మోపిన విద్యుత్‌చార్జీల భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో పట్టణాధ్యక్షులు వద్దే రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి, నాయకులు గుర్రం సూర్యనారాయణ, పద్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## భారత వాయుసేనలోకి పుట్టపర్తి విద్యార్థి

**పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



భారతవాయుసేనకు ఎంపికైన ఆర్.జీవన్ రెడ్డి

భారత వాయుసేనలోకి పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి, పద్మావతిల కుమారుడు జీవన్ రెడ్డి ఏయిర్‌ఫోర్స్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో మంచి మార్కులు సాధించి,మౌళిక పరీక్షలో సైతం విజయం సాధించాడు. 2023 దుండిగల్ ఏయిర్‌ఫోర్స్ అకాడమీ,హైదరాబాద్‌లో సంవత్సరం పాటు శిక్షణ తీసుకుంటున్నాడు. ఇందులో భాగంగా ఆరు నెలల పాటు శిక్షణ పూర్తీ చేసుకున్నారు. తాను ఇంటర్ నుండి ఎంఎస్‌సి ఫిజిక్స్ వరకు భగవాన్ సత్యసాయి బాబా కళాశాలల చదువుకున్నానని, అక్కడే తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానన్నారు. తన బాల్యదశ నుండే పైలెట్ కావాలని కోరుకునేవాడినని, దేశం కోసం వాయుసేనలో చేరడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో ఈ స్థాయికి చేరుకున్నాని, తెలుగు రాష్ట్రాల నుండి ముగ్గురు మాత్రమే ఎంపిక కాగా, వారిలో తాను ఒకడినన్నారు. జీవన్ రెడ్డి తల్లి దం డ్రులు, పద్మావతి, ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ, తమ బాబు చిన్నప్పటి నుండి వాయుసేనలో చేరాలని ఆరాటపడేవాడని, తన ఆరాటాన్ని క్రమశిక్షణ, పట్టుదలతో నెరవేర్చుకోవడం తల్లిదండ్రులుగా తామె ఎంతో గర్వపడుతున్నామన్నారు.

## వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

**పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



వృద్ధాశ్రమంలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

క్రిస్మస్ పర్వదినం సందర్బంగా కర్ణాటకనాగేపల్లిలోని కింగ్స్ చర్చ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నందు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు మంగళవారం పాస్టర్ అరుణ్కుఉఆమర్ సలోమి ఆధ్వర్యంలో 20 మంది వృద్ధులకు వీటిని పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు క్రీస్తు పుట్టుకగురించి వివరించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అజయ్, ఎంజెల్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:**



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ఇంధనం పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పుట్టపర్తి ప్రధాన వీధులవరకు ఎపిఎస్‌పిడిసిఎల్ నేతృత్వంలో ఎనుములపల్లి జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల్లో విద్యుత్ ఎంతో విలువైనదన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా అన్ని రాష్ట్రాల యందు అన్ని జిల్లాలో ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్ళలో ఎల్ఇడి బల్బులే వాడాలని, అనవసరంగా పగటిపూట లైట్లు వేయరాదని, ఇళ్ళలో సలార్ హీటర్లు వాడాలని, వేడినీటితో కాకుండా గోరువెచ్చని నీటితో స్నానం చేయాలని, తద్వారా ఆరోగ్యంగా కూడా ఉంటారన్నారు. అవసరం లేనప్పుడు ఎసిలు, బల్బులు, ఫ్యాన్‌లను స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. అనంతరం ఎపిఎస్‌పిడిసిల్ కదిరి డివిజన్ విద్యుత్ అధికారులు, సిబ్బందితో పాటు విద్యార్థినీ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని "కరెంటును ఆదా చేద్దాం..భావితరాలకు భరోసా ఇద్దాం...విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా...ఇంటింటా కరెంటు పొదుపు...ఊరూరా వెలుగులు...మహోద్యమంగా విద్యుత్ పొదుపును తీర్చిదిద్దుదాం... అంటూ నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇఇ మోజెస్, ఎడిఇ శరవరన్, ఎఇలు నారాయణమ్మ, శీనానాయక్, నారాయణస్వామి పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా తయారీలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి- ఆర్‌డిఓ భాగ్యరేఖ

**పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ భాగ్యరేఖ

ఓటరు జాబితా తయారీలో బూత్‌లెవల్ స్థాయి అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్, సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయం నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొత్తచెరువు, బుక్కపట్నం, మండలాల తహశీల్దార్‌లు రామాంజినేయులు రెడ్డి, సి.కరుణాకర్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌లు నరసింహులు, రెహమాన్‌లు, ఆపరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీయువకులందరూ ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. ఒకే డోర్ నెంబర్‌లో 10 ఓటర్లు నమోదు అయి ఉంటే వాటిని పరిశీలించాలని, మరణించిన వారి ఓట్లను తొలగించాలని, ఫారం06, ఫారం07, ఫారం08ల పూరింపులో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని గుర్తింపు పొందిన రాజకీయా పార్టీలు తమ పార్టీ నుండి బూత్ స్థాయి ఏజెంట్‌లను నియమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి బేకరీ వెంకటనాయుడు, బిజెపి ఎస్.విజయభాస్కర్ రెడ్డి, హరి, సిపిఐ పి.ఆంజనేయులు, కాంగ్రెస్ పుట్ల గంగాధర్, జనసేన బొగ్గరం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో స్వీప్ ప్రోగ్రామ్‌లు చేయాలని సూచించారు. తుది జాబితా అనంతరం తదుపరి ఆన్‌లైన్ నమోదు చేసుకోవచ్చన్నారు.

## యువగళం ముగింపు సభకు తరలివెళ్ళిన తెలుగు తమ్ముళ్ళు

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



నారాలోకేష్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న సామకోటి ఆదినారాయణ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యుగళం పాద యాత్ర ముగియనున్న సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభకు తెలుగు తమ్ముళ్ళు భారీగా తరలివెళ్ళారు. మంగళవారం మాజీమంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి భారీగా టిడిపి శ్రేణులు తరలివెళ్ళారు. పలువురునాయకులు,కార్యకర్తలు పార్టీ ఏర్పాటుచేసిన ప్రత్యేక రైలులో తరలివెళ్ళగా మరికొందరు తమ సొంత వాహనాలలో బయలుదేరి వెళ్ళారు. ఇప్పటికే పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యనాయకులతో కలసి విశాఖపట్నంకు చేరుకున్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తన అనుచరులతో విజయోత్సవ సభకు తరలివెళ్ళి టిడిపి ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను సామకోటి ఆది లోకేష్‌కు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ నియజకవర్గంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించగా, నారాలోకేష్ అభినందించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలో దాదాపుగా 3,200 కిలోమీటర్లు దిగ్విజయంగా పాదయాత్రముగిసిన సందర్భంగా విజయోత్సవ సభలో కూడా పాల్గొనడానికి విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేశారు.

## ఆడుదాం ఆంధ్రకు 2.54 లక్షల దరఖాస్తులు

**-26వ తేది నుండి ప్రారంభంకానున్న క్రీడా పోటీలు -జిల్లా క్రీడాశాఖ అధికారి ఉదయ్‌భాస్కర్**

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), డిసెంబర్ 19, ప్రభాతవార్త**



జిల్లా క్రీడా సాధికారత అధికారి ఉదయ్‌భాస్కర్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడానికి వినూత్న కార్యక్రమంగా పేరొందింది. క్రీడాపోటీల విజేతలకు ప్రభుత్వం భారీగానగదు బహుమతులు ప్రకటించింది. గ్రామ,వార్డుసచివాలయ స్థాయినుండి 5దశలో పోటీలను నిర్వహించడంజరుగుతుందని, ప్రతి దశలోను క్రీడాకారులను ప్రతిభను వెలికితీయడంతోపాటు విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు,నగదు పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. క్రీడా చరిత్రలోమును పెన్నడూ లేని రీతిలో 15 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరూ క్రీడాలలో పాల్గొనడానికి అవకాశం కల్పించారన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి 5 క్రీడలతో ప్రారంభించిందని, అందులో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, షెటిల్ ఉంటాయన్నారు. వీటితో పాటు సాంప్రదాయ యోగ, టెన్నీకాయిట్, మారథాన్ పోటీలను నిర్వహించనుందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 2,54,558 మంది క్రీడాకారులు ఆడుదాం ఆంధ్రకు నమోదు చేసుకోగా, అందులో పురుషులు 1,50,799 మంది, మహిళా విభాగంలో 1,03,759 క్రీడాకారులు నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు. వీరికి గ్రామ, వార్డు సచివాలయాల వారిగాపంపిణీ వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలో క్రికెట్ కిట్‌లో 1633, అడ్వాన్స్ క్రికెట్ కిట్లు పురుషులకు 1088, మహిళలకు 544, షెటిల్‌కాక్ బ్యారెల్స్ 1632, రాకెట్స్ 3,264, నెట్‌లు 544, వాలీబాల్ నెట్‌లు 544, బాల్స్ 1632, టెన్నికాయిట్ రింగ్స్ 1088, కబడ్డీ, ఖోఖో క్రీడలకు గాను నీ క్యాప్స్ 975, యాంగిల్ సెట్స్ 975 పంపిణీ చేయడం జరిగిందని, ముఖ్యంగా క్రికెట్ క్రీడకుగాను పురుషుల విభాగంలో 75,275 మంది, మహిళా విభాగంలో 6,982 మంది, వాలీబాల్ క్రీడకు సంబంధించి పురుషుల విభాగానికి 26,050, మహిళా విభాగానికి 19,163, ఖోఖోకు 5,933 మంది పురుషులతో నేటికి జాబితా ఉన్నట్లుగా క్రీడాశాఖ అధికారి ఉదయ్‌భాస్కర్ పేర్కొన్నారు.

# ప్రజలకు మరింత మేలు జరగాలంటే ముఖ్యమంత్రిగ జగనే ఉండాలి

## - వై నీడ్స్ ఏపి కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాబోయే రోజుల్లోరాష్ట్రం మరి ంత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి మరో మారు ముఖ్య మంత్రిగా జగన్‌మోహ న్‌రెడ్డి ఉండాలని కదిరి ఎమ్మెల్యే డా. పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని వలీసా బ్రోడ్ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసాతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగున్నర సంవత్సర కాలంలో దేశంలో ఏ రాష్ట్ర చరిత్రలో లేని ప్రభుత్వ పాలన అందిస్తూ సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. జగనన్న తీసుకొచ్చిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ ఒక రోల్ మోడల్‌గా నేడు నిలిచిందన్నారు. ఈ విషయాలన్ని జగనన్న ఎందుకు కావాలన్న కార్యక్రమం ద్వారా ప్రజలల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించి వారి మద్దతును కోరామన్నారు. రాబోవు ఎన్నికల్లో జగనన్నను మళ్లీ గెలిపించుకునే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీలాన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపీ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# ఓటు ఒక వజ్రాయుధం

## - ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి - తహసిల్దార్ రవికుమార్



మానవహారం ఏర్పాటు చేసి అవగాహన తెలుపుతున్న విద్యార్థులు



విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహిస్తున్న తహసిల్దార్ రవికుమార్

నల్లచెరువు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల కేంద్రంలో తహసిల్దార్ రవికుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ఎంఈఓ తిరుపాల్ నాయక్, స్కూల్ విద్యార్థులచే ర్యాలీగా వెళ్ళి స్థానిక బస్టాండ్ కూడలిలో మానవహారం పాటించి ఓటు హక్కు గురించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఓటు ఒక ఆయుధం అని, 5 సంవత్సరాలకు ఒక సారి జరిగే ఎన్నికలకు సరైన నాయకున్ని ఎంచుకోవాలని, 2024లో జరిగే ఎన్నికలకు వ్యక్తిని ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి సమర్థంతుడి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఓటు అనేది రాజ్యాంగం ప్రవేశపెట్టిందని, కుల, మతాలకు అతీతంగా మన ఓటు హక్కును వినియో గించుకోని రాష్ట్ర భవిష్యత్తును భారతదేశం యొక్క గౌరవాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటరుదారులు ఏ స్వార్థానికి డబ్బులకు ఆశించ కుండా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీతాలైనా పెంచండి లేదంటే జైలు కన్నా పంపండి

## - అంగన్‌వాడీల నిరసన

అమడగూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీలు

మండలంలోని అంగన వాడి వర్కర్లు మంగళవారం మండల కేంద్రంలో మానహారంగా ఏర్పడి అనంతరం బస్టాండ్ కూడలి మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు 600 మందితో భారీ నిర్వహించారు. సిఐటియు, సిపి ఐ, అంగన్ వాడీలు మాట్లా డుతూ జీతాలైనా పెంచండి లేదా జైలుకన్నా పంపాలంటూ నినాదాలు చేశారు. ఎవరూ అధైర్యపడవద్దని ఉద్యోగులను వేధిస్తే ఆ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచమనడం న్యాయమేనని, సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలన్నారు. సమ్మె మంగళ వారంకు 8వ రోజుకు చేరుకుంది. తెలంగాణ కన్నా అధికంగా జీతాలు పెంచుతామని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి అమలు చేయడంలో విఫల మయ్యాడన్నారు. అంగన్‌వాడీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయమైన తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మినారాయణ, కుళ్లాయప్ప, అంగన్‌వాడి కార్యకర్తలు మణిమాల, సుహాసిని, శ్యామల, జయమ్మ, కృష్ణమ్మ, తులసమ్మ, పద్మావతి, కవిత, రమణమ్మ, అరుణమ్మ, మం జుల, మమత, ప్రశాంతి, జయమ్మ, రాధ, కల్పన, శోభ, సుశీల, ఆకులమ్మ, సునీత, సరస్వతి, భారతి, రమా దేవి, జమరుద్ద, ఆదిలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి విద్యార్థులకు గ్రూప్-2 మోడల్ టెస్ట్ అండ్ మెటీరియల్ పంపిణీ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి/బోయ సామాజిక వర్గానికి చెందిన, డిగ్రీ ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఒక సదావకాశం. ఇటీవల ప్రభుత్వం గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసిన దరిమిలా గ్రూప్-2 ఉద్యోగార్థులకు, శిక్షణ పొందుతున్న వారికి ఉపయోగకరంగా ప్రిలిమ్స్ మోడల్ టె స్ట్ అండ్ మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్‌సి.అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి ఏ.చైతన్యకుమార్, కోశాధికారి జి.పవన్‌కుమార్ సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరం (2002-23)లో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న వారికి కూడా అవకాశం కలదు. ప్రిలిమ్స్ మోడల్ టెస్ట్ పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరచిన వారికి మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుంది. కావున అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 23లోగా వారివారి వివరాలను ఫోన్ ద్వారా అందజేయాలని తెలిపారు. సంబంధిత మార్కుల జాబితా, కులధృవీకరణ పత్రాల జెరాక్స్ కాపీలను మీ ఫోన్ నెంబరుతో సహా తప్పక వాట్సాప్ ద్వారా పంపగలరని 9440774519, 8309090406లను సంప్రదించాలన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి గాయత్రిని కలసి డిమాండ్ చేసిన యుటిఎఫ్ నాయకులు



రె వెన్యూ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు ప్రతి నెల 1వ తేది జీతాలు చెల్లించే విధంగా నిబంధనలు ఉన్నవి. కానీ గత రెండు సంవత్సరాలుగా ఈ నిబంధనలు ఉ ల్లంఘించబడుతున్నవి. 15వ తేది వరకు కూడా చాలా మందికి జీతాలు చెల్లించటం లేదు. దీని వల్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంకు లోన్లు కలిగిన వారికి ప్రతి నెల సకాలంలో వాయిదాలు చెల్లించనందున పెనాల్టీ కట్టవలసిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. కాబట్టి ప్రతి నెల 1వ తేదిన రాష్ట్రములోని ఉద్యోగులు ఉపాధ్యాయుల పెన్షనర్లు అందరూ జీతములు పెన్షన్లుచెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి గాయత్రిని కోరారు.

# కన్స్యూమర్ అవేర్నెస్ ర్యాలీ

అమడగూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మానహారంగా ఏర్పడిన దృశ్యం

జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 18 నుండి 22వతేదీన వరకు జాతీయ కన్స్యూమర్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో పాఠశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఇందులో భాగంగా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపుపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ వినియోగదారుని చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె

నంబులపూలకుంట, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగనవాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ నిరసన వ్యక్తం చేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ మేరకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ నిర్వహిస్తున్న సమ్మె మం గళవారం 4వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు వంటావార్పు కార్యక్రమం ఏర్పాటు చేసిన నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని, న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలంటూ తమ డిమాండ్‌లను నెరవేర్చాలన్నారు. మేము చేస్తున్న ఈ సమ్మెలను అనిచివేయాలనిచూస్తే తగిన గుణపాఠం చేప్తామన్నారు.

# పేకాటరాయుళ్లు అరెస్ట్

తనకల్లు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిరుమలయ్యగారిపల్లి సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై రాజశేఖర్ తమ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ పేకాట ఆడుతున్న 8 మంది నిందితుల నుండి రూ. 13100 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట బెట్టింగులు ఆడుతున్నట్లు తెలిస్తే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# వెలుగు సిబ్బంది పినితీరుపై ఎంపిపి అసంతృప్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వెలుగు సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ శ్రీనిధికి సంబంధించిన రికవరీ శాతం పెంచాలన్నారు. రివ్యూ సమావేశానికి పలువురు సిసిలు రానందున ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలుగు కార్యాలయంలో పనితీరు కూడా సరిగ్గా లేదని, సిబ్బంది పద్దతులు మార్చుకోవాలని ఎంపిపి రమణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల, ఏపియం రమణమ్మ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# భీమునిపల్లిలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ



కార్యక్రమంలో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలంలోని భీమునిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, జనసేన నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 5 కుటుంబాలు వైసిపిలోకి చేరిక



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని బందార్లపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుటుంబంతో పాటు మరో నాలుగు కుటుంబాల వారు టిడిపి పార్టీ వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో మంగళ వారం వైసిపిలో చేరారు. ఎమ్మె ల్యే కేతిరెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పను లకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు. అనంతరం కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని 2వవార్డులో యువనాయకులు కేతిరెడ్డి హర్ష వర్ధన్‌రెడ్డి మంగళవారం పర్య టించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రజల యో గక్షేమాలు, వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ బడు గు, బలహీన వర్గాల వారికి సం క్షేమ పథకాలు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే మరోదఫా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవసరం ఎంతైనా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విందుకు హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురం గ్రామంలో వైసిపి నాయకుడు జోగి శ్రీనివాసులు మంగళవారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు మండల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పుట్లూరు విద్యార్థిని ప్రతిభ





బహుమతి అందుకుంటున్న విద్యార్థిని అనూహ్యరెడ్డి

పుట్లూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అనూహ్యరెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. గైడ్ టీచర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఫ్రీ బస్ విత్ ఔట్ పొల్యూషన్ అంశంపై ప్రదర్శన చేసి క్షుణ్ణంగా వివరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అనూహ్యరెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

# పట్టణంలో పర్యటించిన జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,డిసెంబర్ 19 ప్రభాతవార్త



వార్డులో పర్యటిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి మంగళవారం పట్టణంలోని 20, 21వవార్డు కృష్ణాపురం 7,8 రోడ్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితి గతులు, సమస్యలను అడిగి తెలుసు కున్నా రు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం కింద 18 నుండి 59 సంవత్సరాలు నిండిన మహిళలకు శ్రీనిధి కింద నెలకు 1500 రూపాయలు, యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందిస్తామని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో చదువుతున్న ప్రతి బిడ్డకు ప్రతి ఏటా 15 వేల రూపాయలు, దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు సరస్వతి, విజయకుమార్, తలారి అరుణ, రమాదేవి, రసూల్, సుశీలమ్మ, లక్ష్మీదేవి, షెక్షావలి, బింగి ప్రభాకర్, జనసేన పార్టీ పట్టణాధ్యక్షులు నరసింహాచారి, టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 21న తలనీలాల వేలం పాట



శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరు కోన లో తలనీలాలకు సంబంధి ంచి ఈ నెల 21వతేదీ గురు వారం ఉదయం 11 గంటలకు కోనలోని ఆలయం ఆవరణలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరు రామచంద్రా రెడ్డిలు తెలియచేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది డిసెంబర్ 21 నుండి 2024 డిసెంబర్ 20వతేదీ వరకు భక్తులు స్వామివారికి సమర్పి ంచే తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు సంబంధించి 50 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు తెలియచేశారు.

# అయ్యప్పమాలదారులకు భిక్ష ఏర్పాటు



మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసిన దృశ్యం

యాడికి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని రాయల చెరు వు గ్రామం అయ్యప్పస్వామి మాలదారులకు మంగళవారం బాలాజీ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు మంజుల వెంకటేష్ భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి, వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, శివ మాలదారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, గీతాపారాయణం, అయ్యప్పస్వామి జీవితచరిత్ర గురించి భక్తులకు తెలియచేశారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన భిక్షలో దాదాపు 80 మంది మాలదారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అంద చేస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళ వారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చె క్కులను పంపిణీ చేశారు. యా డికి గ్రామానికి చెందిన ఇద్దరికి మంజూరైన 1.29 లక్షల రూపా యల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల ను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొ ంబాయి రమేష్‌నాయుడు, బాల రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, కాసా చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రేరణ శిక్షణా తరగతులు



విద్యార్థులకు అట్టలు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి డివిజన్‌లోని వెనుక బడిన తరగతుల వసతి గృహా ల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రేరణ శిక్షణా తరగతులను స్థానిక శ్రీసాయి సిద్ధార్థ బిఇడి కళాశాలలో మంగళవారం నిర్వ హించారు. ఈ కార్యక్ర మ ంలో డిబిసిడబ్ల్యుఒ, ఇఒ కుష్టూకొఠారి, ఎబిసిడ బ్ల్యుఒ రంగమ్మ, తాడిపత్రి సబ్‌డివి జన్ అధికారిని డివైఇఒ, తాడిపత్రి ఎంఇఒ, తాడిపత్రి డివిజన్‌లోని హెచ్‌డబ్ల్యుఒ, మ్యాట్రిన్స్‌లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, నరేష్, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ శ్రీనివాసు, సాంబశివారెడ్డి, రఘురాం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

